నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 351 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 10 సోమవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

మరికల్లో ఓపెన్ స్కూల్ పరిశీలించిన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్

నారాయణపేట, మార్చి, 9,(నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ కోఆర్డినేటర్ శ్రీ శివయ్య గారు మరికల్ శ్రీ వెంకట సాయి స్కూల్లో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ తరగతులను పరిశీలించారు విద్యార్థులను అడిగి క్లాసెస్ ఏ విధంగా జరుగుతున్నాయి మంచిగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు చెప్తున్నారు. అని విద్యార్థులని అడిగినారు విద్యార్థులని కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు చెప్పిన ఆన్సర్స్ సమాధానాలు వాళ్ళు తృప్తి చెందారు. ఇందులో రాష్ట్ర పరిశీలకులు మరియు ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ కె చెన్నారెడ్డి, జ్యోతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

40సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

- పాత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు

మార్చి, 9,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 1984-85 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం శ్రీనివాస గార్డెన్ ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం అయ్యారు. 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుని,ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆహ్లాదకంగా గడిపారు.ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రామాచారి, శ్రీనివాస్ రెడ్డి,పీఈటి వెంకటయ్య,అబ్దుల్ గని, లక్ష్మణరావు,బుచ్చిరెడ్డి,కె.బి. నరసింహులు గౌడ్,మాధవ రెడ్డి,పాటు పలువురి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏ ఏ వృత్తిలలో స్థిరపడ్డారు. తమ జీవితాల్లో సాధించిన విజయాలను, గురించి వేదికపై పంచుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువు,ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పట్నం చేన్నయ్య,ఆలంపల్లి ప్రకాష్, స్టేషన్ వెంకటేష్,బిలకంటి వీరేష్, భాస్కర్ గౌడ్,కొండాపురం చంద్రశేఖర్,డోకూర్ మధు గౌడ్, పుట్టపల్లి ప్రభాకర్,శ్రీను,పడమటి సుధాకర్ రెడ్డి,నందు,బాలస్వామి, యాదమ్మ,తిమ్మయ్య , శ్యాంసుందర్ చారి,ఏఎస్ఐ బుచ్చన్న,బుచ్చన్న హేమలత, కృష్ణమూర్తి,సుదర్శన్, శ్యాంసుందర్,కృష్ణమోహన్, శ్రీనివాస్ చారి,సత్తి,రమేష్, హేమలత,అరుణ,పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళనం

- 2000-200125 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు మిత్రురాలు

నారాయణపేట,మార్చి 9,(నగరనిజం):నారాయణపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట కలిసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిర పడిన వారు 25 సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని చిన్ననాటి గత స్మృతులను, మధురానుభూతులను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఆచార్య, మతాజీలు పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివిన మాకు విద్యతో పాటుగా సంస్కారం కూడ నేర్పించిందని అన్నారు. మిత్రులందరిని కలవడంతో తిరిగి బాల్యంలోకి వెళ్లినట్లు అనిపిస్తుందని, ఆనాటి బడి జ్ఞాపకాలను గుర్తు చేసి మనస్సుకు హాయి నింపడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ్ శ్రీ కుంటి ఎల్లప్ప గారు, జిల్లా కార్యదర్శి దూస సీతారాములు , ఉన్నత పాఠశాల కార్యదర్శి పటేల్ శ్రీనివాస్ రెడ్డి , పాఠశాల ప్రధానాఆచార్యులు దత్తు చౌదరి , పూర్వ ఆచార్యులు మతాజీలు, రాములప్ప , బాలకృష్ణారెడ్డి, శ్రీకాంత్ ఎడ్మె పద్మమ్మ గారు, సాయన్న , విజయలక్ష్మి, నాగశ్రీ, అరుంధతి దత్తప్ప , లక్ష్మీ మాతాజీ , పూర్వ విద్యార్థులు ఆచార్య మాతాజీ పాల్గొన్నారు.

పెళ్లికూతురుకు పుస్తె మెట్టెలు అందజేసిన కోన రాజశేఖర్ దంపతులు

- జికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కొన రాజశేఖర్

మార్చి,9,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన మొత్తలి చెన్నమ్మ,ఆంజనేయులు దంపతుల కుమార్తె అశ్విని వివాహం సందర్భంగా అమ్మాయికి పుస్తే మెట్టెలు అందజేసి నూతన వధూవరులు అశ్విని, వినోద్ కుమార్ దంపతులను ఆశీర్వదించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్,నవ్య దంపతులు.గత కొన్ని సంవత్సరాలుగా జీకేఆర్ ఫౌండేషన్ పేరుతో దేవరకద్ర మండలంలో అనేక సామాజిక కార్యక్రమాలను చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అల్లి హనుమన్నయాదవ్,ఒన్నడి రాజు,గొల్ల శ్రీనివాసులు యాదవ్ గారు.బూరుపల్లి ఆంజనేయులు, చెన్నయ్య,నాగరాజు మరియు బంధుమిత్రులు ఉన్నారు.

నేడు పల్లెగడ్డ గ్రామానికి పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక

నారాయణపేట,మార్చి 9,(నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు యువకులకు, పాత్రికేయ మిత్రులకు తెలియజేయడమేమనగా రేపు అనగా 10న మధ్యాహ్నం 2:00 గంటలకు పల్లె గడ్డ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూజా కార్యక్రమానికి మన ప్రియతమ నేత నారాయణపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌరవనీయులు శ్రీమతి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గారు విచ్చేస్తున్నారని నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్లు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

చలో హైదరాబాద్ పద్మశాలి మహాసభను విజయవంతం చేయండి

- ధన్వాడ బిజెపి మాజీ అధ్యక్షులు మాకం సురేందర్

నారాయణపేట,మార్చి 9, (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలో ఆదివారం ధన్వాడ పద్మశాలి చలో హైదరాబాద్ పద్మశాలి మహాసభ కు తరలి వెళ్లారు. ధన్వాడ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు పద్మశాలీలు భారీ ఎత్తున తరలివెళ్లి మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరికల్ ఎస్సై రాములు

నారాయణపేట,మార్చి9,(నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ శివారులో శ్రీవాణి విద్యా మందిర్ స్కూల్ దగ్గర ఒక గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరగింది. అతని వయస్సు అందాజా 50-60 సంవత్సరాలు వరకు ఉండవచ్చును. అట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో మరికల్ ఎస్సై రాములు తెలిపారు. 8712670408 ని సంప్రదించగలరు.

మహిళలు మహారాణులు మహిళ శ్రీ శక్తి అవార్డ్స్

ఖమ్మం : మార్చి 9, (నగర నిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో గల పసుమర్తి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పౌర సమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ పులిపాటి నగర్ వాసవి క్లబ్ పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 18 మంది మహిళా మనులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంపన్నుడు పౌర సమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవత్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడారు ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో పనిచేస్తున్న మహిళలు ను సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో పౌరసమితి షేక్ ఖాసీమ్ వరప్రసాద్ బొగ్గవరపు సతీష్ పసుమర్తి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ కొల్లూరు కృష్ణమూర్తి పద్మజరెడ్డి శ్రీ కళ రెడ్డి గుమ్మడవెల్లి శ్రీనివాస్ పలువురు ప్రముఖులు మరియు పులిపాటి పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

వివాహ నిశ్చయతాంబూల శుభకార్యానికి హాజరైన ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు

ఖమ్మం: మార్చి 9, (నగర నిజం ప్రతినిధి):పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగుడెం గ్రామంలో సుంకర సత్యం కనకమ్మ దంపతుల కుమారుడు వివాహ నిశ్చయ తాంబూల శుభకార్యానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు గారు హాజరై నూతన వధూవరులను గోపి త్రివేణి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బోయిన నరసింహారావు జిడుగు గోపి నాగబాబు బోయిన చందరావు లింగ వేణు మేకల సాయి బోయిన లక్ష్మణరావు మేకల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్య సాయి ప్రేమాలయం మొదటి వార్షికోత్సవానికి హాజరైన మాజీ ఎం ,ఎల్ ,ఏ కందాళ ఉపేందర్ రెడ్డి



ఖమ్మం :మార్చి 9,(నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామం నందు భగవాన్ శ్రీ సత్య సాయి ప్రేమాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాజీ ఎం.ఎల్.ఎ మాట్లాడుతూ మనిషి చేసే సహాయమే ఆయనని దేవుడిగా గుర్తింపునిస్తుందని శ్రీ సత్య సాయి బాబా సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, జక్కేపల్లి సొసైటి చైర్మన్ ఎర్రబోలు చంద్రారెడ్డి మాజీ డైరెక్టర్ కొత్త రాంమిరెడ్డి మాజీ ఎంపిటిసి కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచ్ రాయబారపు రమేష్ స్వాతి కందాళ కమలాకర్ రెడ్డి పగడాల వెంకట్ రెడ్డి కొత్త లక్ష్మారెడ్డి ఈగలపాటి గోపయ్య రామిణి రాంరెడ్డి తుమ్మల శ్రీను స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వేసే సీసీ రోడ్లు కేంద్ర ప్రభుత్వ నిధులు బీజేపీ చేవెళ్ల ఓబిసీ కన్వీనర్ ఎలిగని వెంకటేష్ గౌడ్

మొయినాబాద్, 09 (నగర నిజం): కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్డీఎస్ కింద నిధులు కేటాయించడంతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండుగ చేసుకుంటున్నారని బీజేపీ చేవెళ్ల ఓబిసీ కన్వీనర్ ఎలిగని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన హిమాయత్నగర్లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపెట్టాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి ఎన్ఆర్డీఎస్ కింద నిధులు ఇస్తే వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో నాయకులు పండుగ చేసుకుంటున్నారన్నారు. ప్రజలకు నిజాలు తెలియడంతో బీఆర్ఎస్కు పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లడం లేదని పేర్కొన్నారు. సొమ్ము ఒకరిది అయితే సోకు ఒకరిది అన్న విధంగా నాయకులు గ్రామాల్లో చెబుకుంటున్నారని తెలిపారు. ఎలక్షన్ ఎప్పుడు నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గెలుపొందడం ఖాయమని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నిజమైన ఘనమైన జీవిత చరిత్ర చావా సినిమా దేవకి వాసుదేవ రావు

ఖమ్మం : మార్చి 9, (నగర నిజం ప్రతినిధి):ఖమ్మం పట్టణంలో ఆదివారం వినోద థియేటర్ లో శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చావ సినిమాను ప్రీ షో ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరూ ముఖ్యంగా యువత చావా సినిమాను కచ్చితంగా చూడాల్సిందిగా కోరారు . చావా సినిమా ద్వారా నాటి నిజమైన ఘనమైన చరిత్రను ప్రజల ముందుకు తీసుకు వచ్చినటువంటి చావా సినిమా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . నాడు హిందువుల పైన దాడులను చూసి నాటి మొగల్ రాజులను ఎదిరించి నిలిచిన గెరిల్లా యోధుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజు అని కొనియాడారు . వారు చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని చిన్ననాటి నుండే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ శివాజీ మరణ అనంతరం తండ్రికి తగ్గ తనయుడిగా శత్రువుల గుండెల్లో అగ్గి రగిలించిన శంభాజీ మహారాజ్ వారి చరిత్ర నేటి యువత ప్రతి ఒక్కరూ చూసి. దేశం కోసం ధర్మం కోసం వారు ఎంతటి త్యాగానికైనా కూడా వెనకాడని వారి ధైర్య సాహసాలను చూడడమే కాదు వారు ఆలోచించినట్టుగా దేశం కోసం ధర్మం కోసం మనం ఎందుకు ఆలోచించకూడదు అని ప్రశ్న ప్రతి ఒక్కరు వేసుకోవాలని అన్నారు . చత్రపతి శంభాజీ మహారాజ్ ని మొగలులు చిత్రహింసలకు గురి చేసినప్పటికీ కూడా వారికి ఏ మాత్రం తలగకుండా నిలిచిన గొప్ప యోధుడు శంభాజీ మహారాజ్ శత్రువులే ఆశ్చర్యపడే విధంగా పుడితే శంబాజీ మహారాజ్ లాంటి ఒక్క కొడుకు పుట్టాలి అనే విధంగా నిలిచారు నేడు హిందూ సంస్కృతి సాంప్రదాయాల పైన ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ఓ భారతదేశ యువతరమా ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజుల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమాలు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హిందూ సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు .

వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం
- విద్య వైద్యం ఆర్థిక స్వావలంబనతోనే మహిళా సాధికారత సాధ్యం
- ఐద్వా రాష్ట్ర నాయకురాలు మచ్చా లక్ష్మి

ఖమ్మం : మార్చి 9, (నగర నిజం ప్రతినిధి):వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని టిజి ఆర్టిసి బస్ డిపో సమీపంలో గల వెంకట తులసి టవర్స్ లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివిధ సంఘాలు నిర్వహించే పోరాటాలలో మహిళలు పాల్గొని సమస్యల పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు వ్యాపారం క్రీడలు పరిశోధనలు రాజకీయాలు సైన్యం వంటి ప్రధాన రంగాలలో అగ్రగానిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంటులో చట్టం చేసినప్పటికీ 33% రిజర్వేషన్ అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రోటరీ క్లబ్ ఇన్నర్ విన్ బహునూతల సచి దేవి మాట్లాడుతూ సమాజంలో లింగ సమానత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళలపై అణచివేత వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజా సంఘాలు సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కవి రచయిత వికాస వేదిక ఉపాధ్యక్షురాలు కాలంగి వసంత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో సమాజం బాగుపడుతుందన్నారు. వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళ ప్రగతికి మనందరం సహకరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.ఈ బాధ్యతను ప్రతి ఒక్కరు గుర్తెరిగి నడుచుకోవాలని కోరారు. యువ కవి గుడిసె రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో మహిళలు అన్ని రంగాలలో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ మహిళలపై అణచివేత వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని ఆకాంక్షించారు. వెంకట తులసి టవర్స్ అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళా అభివృద్ధికి కృషి చేయుటలో కొంత లోపం ఉన్నదని ఇంకా సాధికారత సాధించడంలో ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని లోగా ప్రభుత్వాలు షీ టీమ్స్ షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి, బతుకమ్మ చీరలు ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బుక్కా సత్యనారాయణ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. అనంతరం ముదిగొండ మాజీ ఎంపీపీ ఐద్వా రాష్ట్ర నాయకురాలు మచ్చా లక్ష్మి, కవి రచయిత వికాస వేదిక ఉపాధ్యక్షురాలు ఉపాధ్యాయురాలు కాలంగి వసంత కవి రచయిత ఉపాధ్యాయురాలు ఎడవల్లి శైలజ అపార్ట్మెంట్ సభ్యురాలు తాళ్లూరి అనసూయ ఖమ్మం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికురాలు సూరిగంటి ముత్తమ్మ ఉపాధ్యాయురాలు అపార్ట్మెంట్ వాసి కృష్ణ మారుతి కవయిత్రి రచయిత తిరునగిరి సంధ్య రోటరీ క్లబ్ ఇన్నర్ విన్ సామాజిక సేవకురాలు సచ్చి దేవి కోటేశ్వర నాయుడు టిజి ఆర్టీసీ ఖమ్మం డిపో డిప్యూటీ సూపరిండెంట్ విజయలక్ష్మి టీజీ ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ ఉష లను బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట తులసి అపార్ట్మెంట్ సభ్యులు బహుదూతల కోటేశ్వరరావు శివరామకృష్ణ తారక్ నాథ్ ఆళ్ల జగ్గయ్య మనోహర్ నందన్ అనిల్ జైన్ డాక్టర్ అశోక్ రంగనాథ్ మంజులత గోవర్ధన్ మారుతీ రామ్, డేవిడ్ నరేందర్ పలువురు కవులు రచయితలు కొత్తపల్లి కృష్ణారావు రెంటాల చిన్న హుస్సేన్ తిరుమలగిరి శైలజ శ్రీనివాస్ గాయకులు కృష్ణ గరిడేపల్లి శోభనాద్రి పెరుమాల్లపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి యువ శ్రీ బీర కు నారీ రత్న అవార్డు

ఖమ్మం: మార్చి 9, (నగర నిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆమెకు వందనం అనే కార్యక్రమాన్ని విజయవాడలో తలపెడుతూ వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన మహిళలకు నారీరత్న అవార్డును అందిస్తోంది.ఈ సందర్భంగా ఖమ్మం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇందిరా నగర్ ఉపాధ్యాయిని యువ శ్రీ బీరను సంస్థ సీఈఓ డా.కత్తిమండ ప్రతాప్ ఎంపిక చేసారు.ఈ సంస్థ జాతీయ మహిళా అధ్యక్షురాలైన చిట్టే లలిత ఈ ఆహ్వానాన్ని అందించారు.ఉపాధ్యాయురాలైన యువశ్రీ బీర విద్యార్థులకు బాధ్యాతాయుతంగా విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తూ సాహితీ రంగంలో కూడా తమ ప్రతిభను చాటుకుంటున్నారు.శ్రీశ్రీ కళా వేదికకు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా విశేషమైన సహకారం అందిస్తూ సాహితీ సేవలో కృషి చేస్తున్నందుకు నారీరత్న ఉమెన్ ఎక్సెల్స్ 2025 అవార్డు వరించింది.వీరు అభ్యుదయ కవిత్వాన్ని రాస్తూ ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తున్నారు.కవులను కళాకారులను ప్రోత్సహించే శ్రీశ్రీ కళావేదికలో తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తూ కార్యక్రమాలను వీరు జయప్రదం చేస్తున్నారు.తనకు ఈ నారీరత్న అవార్డును ఇచ్చినందుకుశ్రీ శ్రీ కళావేదిక కత్తిమండ ప్రతాప్ కి రమావతి కి జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత కి ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డు అందుకున్న యువశ్రీని సహ ఉపాధ్యాయులు పట్టణ ప్రముఖులు అభినందించారు.

శ్రీశ్రీశ్రీ మాణిక్యేశ్వరి మాత విగ్రహ ప్రతిష్టాపన, నందీశ్వరుల ఊరేగింపు

- ఘనంగా పూజలు

నారాయణపేట, మార్చు 9,(నగర నిజం): నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పలు వార్డులలో శ్రీశ్రీశ్రీ మాణిక్యేశ్వరి మాత విగ్రహం, నందీశ్వరుల విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం శ్రీ శ్రీ శ్రీ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, నందీశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను దేవాలయం పూజారి కుమ్మరి తిప్పన్న, కనకప్ప, మాధవరం గ్రామం మాజీ సర్పంచ్ రాజులయ్యలు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు.

1975 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఘనంగా 50 సంవత్సరాల గోల్డెన్ జూబిలీ ఫంక్షన్

మేడ్చల్ మార్చ్ 09(నగర నిజం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడ్చల్ లో 1975.వ సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజున గోల్డెన్ జూబిలీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో దేశ విదేశాల్లో స్థిరపడ్డ అటువంటి పూర్వ విద్యా ర్తులు వివిధ రంగాలలో కొనసాగుతున్నటువంటి విద్యార్థులు.ఆ రోజుల్లో చదువులు చెప్పిన అప్పటి ప్రధానోపాధ్యాయులు. లింగారెడ్డి , ఉపాధ్యాయులు.మల్లా రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, యాదగిరి స్వామి గారు హాజరు అయ్యారు. వారు మేడ్చల్ జిల్లా పరిషత్ పాఠశాల చదువుకున్న ఈ విద్యార్థులతో తమకున్న అనుబంధం గుర్తుకు చేసుకున్నారు. అప్పటి మొత్తం 62. మంది విద్యార్థుల్లో 39 మంది. 50 సంవత్సరాల తరువాత కలుసుకోవడం నిజంగా అపూర్వఘట్టంగా భావించారు. 16 మంది పూర్వ విద్యార్థులు స్వర్గస్తులయ్యారాని. స్వర్గస్తులైన వారి పట్ల ఎంతగానో చింతిస్తున్నామని అన్నారు,అందరూ 60,సంవత్సరాలు పైపడ్డ విద్యార్థు లే వీళ్ళు కానీ వాళ్ళ వయసును మరచి పోయి 20,ఏళ్ల పిల్లలవలే సొంతోషంగా గడిపారు. ఈ బ్యాచ్ లో ఎందరో ఇంజనీర్ లు, డాక్టర్లు,లాయర్స్,వ్యవసాయదారులు, ఫ్యాక్టరీ ల యజమాన్యులు, ప్రైవేట్ గవర్నమెంట్,లో మంచి ఉద్యోగాలు చేసి రిటైర్ అయిన వాళ్ళు ఉన్నా చిన్న పిల్లలవలే ఈరోజంతా వారి గురువులను గౌరవించి మరియు వారి వారి అనుభవాలు, మధుర స్మృతులు నెమరు వేసుకొని చివరికి జాతీయ గీతం తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ను ముగించారు. ఈ పూర్వ విద్యార్థులందరి తరపున ప్రస్తుత పాఠశాల అభివృద్ధి కోసం, ప్రస్తుతం పాఠశాలలో ప్రధానోపాధ్యాయునికి రూ:1,00,000/- చెక్కు అందజేశారు ఇట్టి డబ్బులతో పాఠశాలలో షెడ్ నిర్మించుట కొరకు ఇచ్చినట్లుగా తెలిపారు.

మేడ్చల్ పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

- మేడ్చల్ టౌన్ లోని రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో, ఆర్టీసి కాలనీ ల యందు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు.

మేడ్చల్ మార్చ్ 09 (నగర నిజం)త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత, యోగి ప్రబోధానంద యోగపీఠం స్థాపించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామిజీ రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను గురించి ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల గురించి తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది. అని అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక హైదరబాద్ కమిటీ అద్యక్షుడు, సభ్యులు, సి.హెచ్.గిరి, నర్సింహ చారి, ఎన్.ఎస్ కుమార్ , మధు, పాపిరెడ్డి, జనార్దనరావు, నాగమణి, లక్ష్మి, అంజి, పవన్, కుమార్, చిత్రభాను, మంగమ్మ, శోభ , రమ, చంద్రకళ ,పద్మ, శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

28వ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న పీవీ పాఠశాల

- జ్యోతి ప్రజ్వలన చేసిన పలువురు ప్రముఖులు

మేడ్చల్ మార్చ్ 09 (నగర నిజం)మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాల 28వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి,మాజీ జెడ్పిటిసి జెకే. శైలజ హరినాథ్,మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మేడ్చల్ పట్టణంలో పాపారాయ విద్యానికేతన్ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి హోదాలలో ఉద్యోగాలు సంపాదించడం జరిగిందని అన్నారు.విద్యార్థుల క్రమశిక్షణకు మారుపేరుగా పాపారాయ విద్యానికేతన్ పాఠశాల నిలుస్తుందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అగాత్యలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు గీత మధుకర్, ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్, మేడ్చల్ మండలం ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు పి. గిరిబాబు, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ట్రెజరర్ రమేష్, పాండు,పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ అనిత ప్రియా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమ్డాపూర్ గ్రామంలో ఘనంగా మల్లికార్జున స్వామి బోనాల జాతర, కళ్యాణ మహోత్సవం, పోతరాజుల విన్యాసాలు

మొయినాబాద్,09(నగర నిజం) : పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలతో శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు రెండవ రోజు అమ్లాపూర్లో జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం మల్లికార్జున స్వామి దేవాల యంలో మాఘమాస బహుళ చవితి సదర్ పట్టం, మహా మంగళ హారతితో ప్రారంభించారు. అనంతరం గ్రామంలో భక్తులు స్వామి వారికి బోనాలతో నైవేద్యాన్ని పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరారు. దీంతో బోనాల ఉత్సవాల్లో పోతరాజుల ఆటలు, శివసత్తుల పూనకాలు, డప్పుల మోతమోగింది. స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఒగ్గు రాజులు కన్నుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం వేధికను పచ్చని మామిడి తోరణాలు, పూలమాలతో అలంకరించి పసుపు కొమ్ములు ఏర్పాటు చేశారు. దీంతో కళ్యాణ మండపం భక్తులకు కనువిందు చేసింది. కళ్యాణ మహోత్సవం అనంతరం అగ్నిగుండాలలో శివసత్తులు నడుచుకుంటూ వెళ్లారు. దీంతో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వివిధ ప్రాంతాల నుంచి ఆయా గ్రామాల నుంచి వేలాధి మంది భక్తులు పాల్గొని ఆనందంగా తిలకించారు. విచ్చేసిన భక్తులందరికి యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు కలిసి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయండి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్.

మొయినాబాద్, 09 (నగర నిజం):టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు పిలుపునిచ్చారు.ఈ నెల 11 మంగళవారం నాడు శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా రెండవ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి ,మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్ , సత్యనారాయణ, నగునూరి శేఖర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాం నారాయణ లతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి,9,(నగర నిజం): మండల కేంద్రంలోని తాళ్లపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయిలు, పోతారెడ్డి పేట 10 లక్షల రూపాయలు, ఎన్ ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, కూడావెల్లి చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, అబ్బుల ఉమారని బాలా గౌడ్,మాజీ సర్పంచులు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాల్ యాదవ్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత, కూడా వెల్లి డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పూడూరి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బ్యాగరి నవీన్, మైపాల్ యాదవ్, గోపరి రమేష్, గడ్డం యాదగిరి,ఎల్లం యాదవ్, బాలమల్లు, మైనార్టీ సెల్ నాయకులు నిజాం, చందు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట సుజాత రామలింగారెడ్డి



దౌల్తాబాద్ మండలం, మార్చి, 9 ,(నగర నిజం): సురంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు కూతురు వివాహానికి కొంపల్లిలోని ఫంక్షన్ హాల్లో హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ జడ్పీటీసీ రణం జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్,తోట కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నవ దంపతులను ఆశీర్వదించిన సోలిపేట సతీష్ రెడ్డి

మిరుదొడ్డి మండలం, మార్చి , 9,(నగరనిజం): ధర్మారం గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారితో పాటు మోతే సర్పంచ్ కాలేరు శ్రీనివాస్,వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

ములుగు మండలం, మార్చి, 9,(నగర నిజం):ఈరోజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. తధానంతరం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేయడం జరిగింది దీనిలో భాగంగా ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు ఆదాస్ మహేష్ మాదిగ మాట్లాడుతూ 1) ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించాలి 2) మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం తొమ్మిది పెర్సెంట్ గా ప్రకటించిన ప్రభుత్వం 11 శాతానికి పెంచాలి 3) తెలంగాణలో అత్యధికంగా ఉన్న మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర ఎం ఈ ఎఫ్ ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మరియు సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మరియు జగదేవూర్ మండల అధ్యక్షులు రాజు మరియు ములుగు మండల్ ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు రాముని మల్లేష్ ములుగు మండల్ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి కొమ్ము వినోద్ కుమార్ మరియు ములుగు గ్రామ కమిటీ అధ్యక్షులు తోడేటి నవీన్ మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించిన జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

నారాయణపేట,మార్చి 9, (నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ వాస్తవ్యులు లికీ"శే వైద్యం లక్ష్మయ్య గారి అకాల మరణంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు గుండె నిబ్బరం చేసే మనోధైర్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట, మార్చి 9, (నగర నిజం): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మాద్వార్ గ్రామం లో నేడు మన ప్రియతమ నాయకుడు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద మాధ్వార్ గ్రామంలోని ఎస్సీ వాడలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, కట్ట సురేష్ అయ్యా గ్రామ పెద్దలు సంతోష్ రెడ్డి గార్ల రాములు బొంబాయి శంకర్ వడ్ల సత్యనారాయణ పేట సొరప్ప ఎర్రం కోళ్ల పెద్ద లక్ష్మయ్య గుడిసె ఎర్ర తాయప్ప బుడబోయి బాలు వడ్ల నరసింహ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

నారాయణపేట, మార్చి 9,(నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రం లోని న్యూగుంజ్ లొ నివాసం ఉంటున్న 13వార్డ్ మాజీ కౌన్సిలర్ వేంకట్రములు గారు నూతనంగా ఏర్పాటు చేసిన శివ పెయింట్స్ హార్డవేర్ ప్రారంభోత్సవంనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారుఈ సందర్భంగా సముదాయ నిర్వహకులు జడ్పర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారిని శాలువా తో సత్కరించారు.

మరికల్ లో స్వీట్లు పంపిణీ

నారాయణపేట,మార్చి 9, (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి...
భారత్ మరో మైలురాయి ప్రపంచ ఛాంపియన్ ట్రోఫీ విజయం సాధించిన భారత క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ... ఆనందంతో మిఠాయి తినిపించుకోవడం జరిగింది. భారత్ మాతాకీ జై జై హింద్ కుసూరు రవి భారతీయ జనతా పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

' క్రీడలతోనే మానసిక ఉల్లాసం '

- గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్
- విజయవంతంగా ముగిసిన ఎపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

ఇబ్రహీంపట్నం, మార్చి 9 (నగరనిజం) : నిత్యం బిజీగా ఉండే వారికీ క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. గత 45 రోజులుగా తన తండ్రి కీర్తి.శే.సుదర్శన్ గౌడ్ జ్ఞాపకర్థంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఎపీఎల్ సీజన్ – 8 ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఇందులో 10 జట్లు పాల్గొనగా ఇందులో మొదటి బహుమతి మహాత్మ యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. 46 వేలు, గెలుపొందగా, ద్వితీయ బహుమతి యువ చైత్యన్య యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. 28 వేల బహుమతిని అందుకున్నారు. గెలుపొందిన జట్లకు మని ప్రైజ్ తో పాటు షీల్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... యువతంటే మార్పును ఆశించే నవతరం అని అన్నారు. యువత అవకాశాలను అందిపుచ్చుకొని భవితకు బాటలు వేయాలన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించే ఆత్మవిశ్వాసం వారి సొంతం అవుతుందన్నారు. కొందరు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకుంటుండగా, మరికొందరు చెడు వ్యసనాలకు బానిసలై పెడదోవ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని, ప్రతి ఒక్కరూ ఆటలు ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆటల, పోటీలలో గెలుపోటములు సహజమని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడంతో యువతలో నూతనోత్తేజాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్రికెట్ టోర్నమెంటులు మరిన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరె జంగయ్య, రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రజిని కాంత్, పాండురంగారెడ్డి, రవి గౌడ్, యువకులు ప్రవీణ్ గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చలాసాని కళ్యాణ మండపం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మార్చి 9 (నగరనిజం) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నీలం సంజీవరెడ్డి రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన చలాసాని కళ్యాణ మండపాన్ని ఆదివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ మండపం నిర్వహకులు చలాసాని రాజేంద్రప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ప్రజలంతా కళ్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు చేరువగా అతి సమీపంలో కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే అభినంధించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, మాజీ కౌన్సిలర్లు కాకుమాను సునీల్, కోశిక ఐలయ్య, హరిత యాదగిరి, బొక్క రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, ధనరాజ్, శంకర్ గౌడ్, రాజాబాబు, శ్రీనివాస్, మధుసూధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎమ్మెల్యే

రంగారెడ్డి జిల్లా, మార్చి 9 (నగరనిజం) : విజ్ఞాన సముపార్జనకు ఏకైక నిలయం గ్రంథాలయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డిగూడలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ...గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని అన్నారు. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు లభిస్తాయని, తద్వారా విజ్ఞానం పెరుగుతుందన్నారూ. పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం అనేది పెరుగుతుందని చెప్పారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. యువతీ,యువకులంతా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరలో గ్రంథాలయాన్ని పూర్తిచేసి, అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కోసం లక్ష సంతకాల సేకరణ

- అసెంబ్లీలో కోసం చట్ట సాధనకై దశల వారీగా ఉద్యమం
- జన్వాడలో ప్రారంభమైన సంతకాల సేకరణ

శంకర్‌పల్లి/నగర నిజం: రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం నార్సింగ్ మున్సిపాలిటీలోని జన్వాడ గ్రామంలో లక్ష సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభమైంది. తెలంగాణలోని గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ఇద్దరు దివ్యాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని జాతీయ వికలాంగుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరేడ్డి, చేవెళ్ళ డివిజన్ అధ్యక్షులు కాసాల యాదయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా జన్వాడలో సంతకాల సేకరణ కార్యక్రమన్ని అయన ప్రారంభించారు కాసాల యాదయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్‌లు, 32 జిల్లా పరిషత్‌లు ఉన్నవి. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు దివ్యాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి మరియు మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి, ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్ లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26వేల 968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు మాట్లాడుతూ.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. 2025 మార్చి 1 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.సంతకాల సేకరణ అనంతరం అనంతరం జన్వాడలో వార్డ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కాసాల యాదయ్య.. అధ్యక్షులుగా బీర్ల చిన్నకుమార్, ఉపాధ్యక్షులుగా శేట్టి కుమార్, ప్రధాన కార్యదర్శి కాట్నె శేఖర్, కోశాధికారిగా మంగలి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా జోగు గంగయ్య, లచ్చయ్య, ప్రచార కార్యదర్శిగా ఠాకూర్ సీతల్ సింగ్, మంగలి జంగయ్యను ఎన్నికొన్నారు.

మహిళా హక్కుల తొలి గొంతుక : సావిత్రిబాయి పూలే

- సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 9 నగర నిజం: విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని ఆత్మవిశ్వాసంతో నమ్మి దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన నిక్కర్చైన స్త్రీవాది కట్టుబాట్లను సాంప్రదాయాలను ధిక్కరించి తమ హక్కులకై మహిళలు నినదించేలా స్ఫూర్తినిచ్చిన సంఘసంస్కర్త ఆకలిగున్న వారి కడుపు నింపిన అన్నపూర్ణ అణగారిన వర్గాల గుండె ఘోషకు గుంతకనిచ్చిన దిశాలి.. సావిత్రిబాయి పూలే నేడు ఆమె వర్ధంతి. తన అవిశ్రాంత పోరాటం అనితరమైన సేవలతో సావిత్రిబాయి జాతి జనుల మనసులో శాశ్వతంగా నిలిచిపోయారు. సావిత్రిబాయి పూలే మార్చి 10 1897న 66 సంవత్సరాలు వయసులో ప్లేగు వ్యాధితో పోరాడుతూ మరణించారు. ఆమె ధైర్యం స్థితిస్థాపకత మరియు కరుణ యొక్క వారసత్వాన్ని వదిలి మనందరికీ దూరమైన రోజు. సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ వారికి ఇవే మా ఘన నివాళులు.

ఉచిత వివాహాన్ని నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు ఉపేందర్ గుప్త

దిల్సుక్నగర్ మార్చ్ 9 (నగర నిజం)మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యం లో నాగోల్,మోహన్ నగర్ లో ఉన్న శ్రీ దాన ఆంజనేయ స్వామి దేవాలయం లో 219 ఉచిత వివాహాన్ని నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు ఉపేందర్ గుప్త.హిందూ సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా వివాహం జరిపించడం జరిగిందని ఉపేందర్ గుప్త తెలిపారు.వివాహం చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న పేద జంటలు ఎవరైనా ఉంటే 15 రోజుల ముందు సంప్రదిస్తే ఉచితంగా వివాహం చేస్తామని మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త అన్నారు.వివాహాలు జరిపించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని దాతల సహకారం మర్చిపోలేనిదని తెలిపారు. ఉచిత వివాహాలతో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త ను పలువురు అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.

వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలో ఘనంగా క్లాష్ అఫ్ కన్సోల్స్ గేమింగ్ కేఫ్ ప్రారంభోత్సవం

వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని కొటాక్ బ్యాంక్ పక్క లైన్ లో ప్రొప్రైటర్ సాయి ఈశ్వర్ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్లాష్ అఫ్ కన్సోల్స్ గేమింగ్ కేఫ్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూట్యూబర్, యునికి గేమర్ చేతుల మీదుగా ఆదివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంతంలో ఇలాంటి గేమింగ్ కేఫ్ ఎక్కడా లేదని ఈ వనస్థలిపురం ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. పిల్లలకు పెద్దలకు ఇది ఎంతో మంచి వినోదాన్ని అందిస్తుందని అన్నారు. దీంతో మీరు మంచి అనుభూతిని పొందుతారని తెలిపారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మరిన్ని వివరాల కోసం 8522006115 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

రుచికరమైన హలీంకు కేంద్రంగా బి.యన్ రెడ్డి నగర్ లోని పరివార్ చికెన్ హలీం సెంటర్



బి.యన్.రెడ్డి నగర్/నగర నిజం : బి.యన్ రెడ్డి నగర్ ఎస్కేడి నగర్ లోని పరివార్ పాన్ మహల్ ప్రొప్రైటర్లు మొహమ్మద్ జావిద్, మహమ్మద్ ఆజీ, మొహమ్మద్ హర్షద్, మిస్బావ్ రెహమాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన పరివార్ హలీం సెంటర్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొపరైటర్ మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో, ఒక ఎగ్ తో చికెన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. గత 8 ఏళ్ల నుండి ఇక్కడ హలీం సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు రుచికరమైన హలీం ను అందిస్తున్నామని తెలిపారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9885978672 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తున్నామని, ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని కావున మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా బలజిగూడ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

అబ్దుల్లాపూర్మేట్ /నగరనిజం: రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మేట్ మండలం బలజిగూడ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు వేలాది సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఉదయం స్వామివారికి అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల చేత వేద పారాయణం, హోమాలు, హారతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వీరభద్ర స్వామి మరియు భద్రకాళి అమ్మవారికి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో ఆలయ పరిసరం మారుమ్రోగింది.ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేయగా, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఉత్సవ ఏర్పాట్లలో భాగస్వామ్యులయ్యారు. భక్తులు స్వామివారి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా భక్తుల భజనలు, కోలాటాలు, శివ నామస్మరణ కార్యక్రమాలు భక్తిభావంతో సాగాయి. భక్తులు తమ మొక్కులు తీర్చుకుని, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని తృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్

కందుకూరు/ నగరనిజం: కందుకూరు మండలం మిర్కాన్ పేట గ్రామంలో గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణరాజు పుట్టినరోజు సందర్భంగా సీఐ కృష్ణరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ అనంతరం ఆయన మాట్లాడుతూ... పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో కుటుంబం చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఘనంగా లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు

రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పరిధిలోని లయోలా మోడల్ స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సుపరిశీలితమైన విద్య విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌కు బలమైన పునాది వేస్తుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి,వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లయోలా మోడల్ స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.స్కూల్ కరస్పాండెట్ కొత్త రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... లయోలా హైస్కూల్ గత 35 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మా స్కూల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు టీచర్లు పోలీస్ ఆఫీసర్లు కావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు.స్కూల్ కరస్పాండెంట్ కొత్త రవీందర్ గౌడ్, చైర్మన్ కొత్త అభినందన్ గౌడ్, తారుమతిపేట్ పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రహర్ష గౌడ్, హెడ్మాస్టర్ శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొని, వార్షిక ప్రగతిని తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అంతేకాకుండా, విద్యార్థులకు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాదు శ్రీనివాస్, జోర్కా జగన్ ముదిరాజ్, నక్క రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ "బస్తి బాట " కార్యక్రమం..

స్వాగతం పలికిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి శివకుమార్..

నగర నిజం ,సికింద్రాబాద్, మార్చి 09:సికింద్రాబాద్ నియోజక వర్గం, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో గల కట్టెల మండి, ఇందిరా నగర్ "డి " కాలనీ, ఇందిరా నగర్ "సి" కాలనీ, శేష పహాడ్, ఏరియ లో "బస్తీ బాట " కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమము లో డ్రైనేజ్ సమస్యలు, మంచినీటి సమస్యలు, బోర్ సమస్యలు,ఇనుప కరెంటు స్థంబాలు, ఎలక్ట్రిసిటీ సమస్యలు, రోడ్ల సమస్యలు బస్తీ ప్రజలు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే గాని, కార్పొరేటర్ గాని తమ సమస్యలు పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారు. ఈ యొక్క సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరియు ప్రభుత్వం దృష్టికు తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆదం భరత్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, తార్నాక డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ గౌడ్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, సీనియర్ నాయకులు ఈసన్న, మైనార్టీ సీనియర్ నాయకుడు షకీల్ ఖాన్, కేకేసి చైర్మన్ గంట రాజు సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి శివకుమార్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమెర్, అబ్దుల్ నిసార్, ఎస్ శ్రీను, రవి, ఎ సంతోష్ యాదవ్, ఆంటోని, వెంకట్,రాజారాం, యాదుల్ల, అడ్డగుట్ట కమిటీ మెంబర్స్ మంద ప్రభాకర్, హరి, రమేష్, టిప్పు, వి. పోచయ్య, నదీమ్, రేవంత్, ఫహాద్, పహాన్, జబ్బర్, నభి, అడ్డగుట్ట కాంగ్రెస్ మహిళా నాయకులు దొమ్మాటి నాగమణి, లక్ష్మీ యాదవ్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ సిఅండ్ డబ్ల్యూ,ఆర్ఒహెచ్ లో మహిళాదినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ ఎం శివగామి సెల్వి

నగర నిజం , సికింద్రాబాద్, మార్చి09:సనత్ నగర్ రైల్వే కార్మికులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి అండ్ డబ్ల్యూ , ఆర్ ఒ హెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి ఎం శివగామి సెల్వి అసిస్టెంట్ కమిషనర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా ఇంకా అధికంగా ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బయట ఉద్యోగం చేస్తూ ఇంట్లో ఒక తల్లిగా, భార్యగా,ఒక చెల్లిగా తమ భాద్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ ఇ, సి అండ్ డబ్ల్యూ, ఎస్ సి, ఎస్.మురళి, జె. ప్రేమలత, స్వప్నప్రియ, జ్యోతి, స్వాతి, లావణ్య, మరియు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బ్లాక్ బోర్డ్ పబ్లిక్ పాఠశాలలో "ఉడాన్ - లేచి ఎగురు, గెలుచుకో" కాన్సెప్ట్‌తో వార్షికోత్సవాలు

ఇంజాపూర్ / నగరనిజం: ఇంజాపూర్ లోని బ్లాక్ బోర్డ్ ప్రజా పాఠశాల వార్షికోత్సవాలు "ఉడాన్ – లేచి ఎగురు, గెలుచుకో" అనే కాన్సెప్ట్‌తో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో చిన్న పిల్లల నుంచి పెద్ద పిల్లలు వరకు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నాటకాలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు, క్రీడా పోటీలు నిర్వహించి, తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి హరిత ధనరాజ్ ధనరాజ్ (మాజీ పురపాలక ఉపాధ్యక్షురాలు, తుర్కయంజాల్), పాఠశాల యాజమాన్యం పిల్లల భవిష్యత్తు కోసం చేస్తున్న అంకితభావాన్ని ప్రశంసించారు. పాఠశాల సంచాలకులు ఎన్. రామలాల్ మరియు ఎన్. ప్రవల్లిక తమ ఆధునిక విద్యా విధానాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ ప్రొ కబడ్డీ క్రుటిపాత్ర వి. శ్రీను నాయక్ మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించే విధానాన్ని కొనియాడారు. పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా శిక్షణను అందించేందుకు తమవంతుగా సహాయపడతామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకుడు పురుషోత్తం మాట్లాడుతూ, పిల్లలకు విద్యతో పాటు కళలు, నృత్యం, సంగీతం, నాటకాలు నేర్పించడం ఎంతో విలువైన అంశమని పేర్కొన్నారు. బ్లాక్ బోర్డ్ ప్రజా పాఠశాల మరింత అభివృద్ధి చెందేందుకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వేదికపై ఆచార్య ఎన్. రవికుమార్ మరియు సామాజిక సంక్షేమ పాఠశాల ఉప ప్రిన్సిపాల్ హుస్సేన్ మాట్లాడుతూ, ఐఐటీ మునుపటి విద్యార్థులు అయిన యాజమాన్యం ఇలాంటి పాఠశాలను నిర్వహించడం పరిసర ప్రాంతాల పిల్లలకు గొప్ప అవకాశమని ప్రశంసించారు. సంచాలకులు రామలాల్ ప్రవల్లిక మాట్లాడుతూ, "మా పిల్లలు విద్యా రంగంలోనే కాకుండా సాంస్కృతిక, కళా, క్రీడా రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. 'ఉడాన్' అనే కాన్సెప్ట్ ద్వారా కలలు కనడమే కాక, వాటిని నిజం చేసుకోవడానికి అవసరమైన మార్గదర్శనం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అన్నారు. పాఠశాల ప్రారంభం నుండి నేటి వరకు విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు తమ పాఠశాల తక్కువ ఖర్చుతోనూ, ఆధునిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల విజయం సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి నాగమణి వెంకటి సేవలను గుర్తించి సన్మానించడంతో పాటు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా "ఉడాన్ – లేచి ఎగురు, గెలుచుకో" కాన్సెప్ట్‌తో జరిగిన వార్షికోత్సవాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల హర్షధ్వానాల మధ్య ఘనంగా ముగిశాయి.

హయత్ నగర్‌లో సంయుక్త పిల్లల హాస్పిటల్ ఘనంగా ప్రారంభం

హయత్‌నగర్/ నగరనిజం: హయత్ నగర్ జాతీయ రహదారి సీఎంఆర్ సమీపంలో చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో 50 పడకల సామర్థ్యం గల సంయుక్త పిల్లల హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంచర్ల సత్యనారాయణ రెడ్డి, భాగ్యలత కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి హాజరై హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఈ హాస్పిటల్ హయత్ నగర్ మరియు పరిసర ప్రాంతాల పిల్లలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి సహాయపడుతుందని అన్నారు. చిన్నారులకు అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, నూతనంగా ఏర్పాటైన ఈ ఆసుపత్రి అత్యాధునిక వైద్య పరికరాలతో పాటు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ హాస్పిటల్ ద్వారా అత్యవసర చికిత్సలు, ప్రత్యేక శిశు సంరక్షణ, పిల్లల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహార సేవలు అందించనున్నారు. స్థానిక ప్రజలు, వైద్య నిపుణులు ఈ ఆసుపత్రి ప్రారంభాన్ని హర్షిస్తూ, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఇది ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్ రవీంద్రనాథ్ రెడ్డి ,డాక్టర్ ఎల్ సుశాంత్ ప్రభాత్, డాక్టర్ వై.జ్యోతి, వైద్య నిపుణులు,విజయ హాస్పిటల్ సిబ్బంది,పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

బిఎం కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో 2025



హయత్‌నగర్/నగరనిజం: మదర్ డైరీ వెనుక, డాక్టర్స్ కాలనీలోని బిఎం కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించే ముఖ్యమైన కార్యక్రమాల్లో ఒకటైన సైన్స్ ఎక్స్పో 2025 ఘనంగా నిర్వహించారు. ఈ ఎక్స్పోలో విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి, తమ సృజనాత్మకతను, పరిశోధనా నైపుణ్యాలను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో పర్యావరణ సంరక్షణ, నూతన శక్తి వనరులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, స్పేస్ రీసెర్చ్ వంటి విభిన్న అంశాలపై ఆకర్షణీయమైన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. ముఖ్య అతిథులుగా క్రీడా విశ్లేషకుడు, క్రికెట్ అంపైర్ మరియు అంతర్జాతీయ వ్యాఖ్యాత (సోనీ టీవీ) ఇల్లేందుల రాంప్రసాద్,ప్రముఖ అనువంశిక శాస్త్రవేత్త, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) డాక్టర్ ఇందర్జీత్ కౌర్ (శాస్త్రవేత్త, మా పాఠశాల సందర్శించటం గర్వించదగ్గ విషయం. వయస్సుతో కలిగే మాక్యులర్ డిజెనరేషన్ (ఏఎండీ), మయోపియా, గ్లౌకోమా వంటి కన్ను వ్యాధులపై ఆమె చేసిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు,యువ పరిశోధక మెరిట్ అవార్డు (ఏఆర్వో, 2007), అమ్జద్ రాహీ బహుమతి (2005), బి.ఎం. బిర్లా సైన్స్ మెడల్ (2011) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు) హాజరైన శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ముఖ్య అతిథులు డాక్టర్ ఇల్లేందుల రాంప్రసాద్, ఇందర్జీత్ కౌర్ మాట్లాడుతూ.... సైన్స్ ఎక్స్పో విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టికోణాన్ని పెంపొందించేందుకు గొప్ప వేదికఅని ప్రశంసించారు. సైన్స్ ఎక్స్పో విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టికోణాన్ని పెంపొందించేందుకు గొప్ప వేదిక అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని, వారి శ్రమ, సృజనాత్మకత అభినందనీయమని పేర్కొన్నారు.బిఎం కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించడంలో కీలక భూమిక పోషించారని హాజరైన విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ సైన్స్ ఎక్స్పో 2025 విద్యార్థులకు ఒక వినూత్నమైన లెర్నింగ్ అనుభూతిని అందించిందని వ్యాఖ్యానించారు.పాఠశాల కరస్పాండెంట్ ,చైర్మన్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మా సైన్స్ ఎక్స్పో 2025 కార్యక్రమానికి విచ్చేసినందుకు అతిథులుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బిఎం కాన్సెప్ట్ స్కూల్ లో సైన్స్ ఎక్స్పో 2025 ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమని ఈ సందర్భంగా, ప్రముఖులు మా పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఆశీర్వదించటం మా కోసం గర్వకారణంని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ,చైర్మన్ బ్రహ్మయ్య, ఆంజనేయులు ,ప్రిన్సిపాల్ కే.జ్యోతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

NN NEWS నగరనిజం

ఘనంగా ఆవిడ్ గేమ్ జోన్ ప్రారంభం

హయత్‌నగర్/ నగరనిజం: హయత్‌నగర్ ఇంజాపూర్ రోడ్డులోని నయరా పెట్రోల్ బంక్ సమీపంలో ఆవిడ్ గేమ్‌జోన్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గేమింగ్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్, స్వరూప మాట్లాడుతూ, "సరికొత్త అనుభూతిని అందించేలా మా గేమ్ జోన్‌ను రూపొందించాము. ఇక్కడ సోనీ ప్లే గేమ్స్, స్నూకర్స్ వంటి అధునాతన గేమింగ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, ప్రొఫెషనల్ స్థాయిలో గేమింగ్ అభ్యాసం చేసేందుకు కూడా ఇది ఒక ఉత్తమ వేదిక. ప్లేయర్లకు తక్కువ ధరల్లో ఉత్తమమైన అనుభవాన్ని అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము" అని పేర్కొన్నారు. అంతేకాక, భవిష్యత్తులో గేమింగ్ టోర్నమెంట్లు, స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లు, స్పెషల్ ఈవెంట్లు నిర్వహించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువత, గేమింగ్ ప్రియులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొత్త తరహా వినోదాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన నిర్వాహకులను పలువురు అభినందించారు. ఆవిడ్ గేమ్ జోన్ యువతకు ఉత్తమమైన గేమింగ్ అనుభవాన్ని అందించడమే కాకుండా, గేమింగ్ ప్రొఫెషనల్‌గా ఎదగాలనుకునే వారికి కూడా గొప్ప అవకాశాలను కల్పించనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ,తదితరులు పాల్గొన్నారు.

"వావ్ కిడ్స్ వండర్ బేస్"లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

హయత్‌నగర్/నగరనిజం :హయత్ నగర్ సూర్య నగర్, సత్య నగర్ రోడ్ నెంబర్ 4 లోని డబుల్ బెడ్ రూమ్ భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న వావ్ కిడ్స్ వండర్ బేస్ ప్రీస్కూల్ ఆధ్వర్యంలో స్వామి శంకర్ ఫంక్షన్ హాల్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జరిపారు. వైస్ ప్రిన్సిపాల్ పూజ వార్షికోత్సవ వేడుకల విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ... "ప్రాథమిక విద్య చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి కీలకం. ఇటువంటి వేడుకలు వారి సృజనాత్మకతను పెంచడంలో సహాయపడతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, డే కేర్ విద్యార్థులు అందించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్యాలు, నాటకాలు, గేయాలు వీక్షకులకు వినోదాన్ని అందించాయి. విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుస్కారాలతో గౌరవించారు. స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ... చిన్నారుల అభివృద్ధికి శ్రద్ధ తీసుకుంటామని, మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందిని వారు అభినందించారు. ఈ వేడుకలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సహాయ పడతాయని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరపాలని తల్లిదండ్రులు కోరారు. చివరిగా, విద్యార్థుల జోష్, ఆనందంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

NN NEWS నగరనిజం

NN NEWS మహబూబ్

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE